

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 5 ఆగస్టు 2024 | 10పేజీలు




# విజృంభిస్తున్న దోమలు..

# మంచం పట్టిన పల్లెలు..



- చిన్న ప్రాణి.. పెద్ద ప్రమాదం
- పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం
- పరిశుభ్రత, జాగ్రత్తలతోనే నివారణ



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వర్షాకాలం వచ్చిందంటే దోమలు, ఈగలు విజృంభించి ప్రజలు విష జ్వరాల బారిన పడుతుండడం సాధారణమే.. కానీ మరేప్పుడు లేనంతగా ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ప్రజలు విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకు పల్లెల్లో పారిశుధ్యం పడకేయడం.. ఎక్కడ చూసినా దుర్గంధం మురుగు నీటి ప్రవాహం తాండవిస్తోంది. పారిశుధ్యం మెరుగునకు చేపట్టాల్సిన చర్యల విష యంలో జిల్లా, మండల అధికార యంత్రాంగం ఎన్ని మార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక గ్రామస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన చెత్తాచెదారాలు, ఫాగింగ్ చేయక పోవడం, మురికి కాలువలో బ్లీచింగ్ పాడర్ చల్లకపోవడంతో గ్రామాలు విష జ్వరాలతో పడకేస్తున్నాయి.

2 లో



# సమస్యలకే 'ఆదర్శ'మ పాఠశాల..?

- గుడిసెలో వంటశాల
- వర్షం, వేసవిల్లో తప్పని తిప్పలు
- పారిశుధ్యానికైనా నోచుకోలే
- రోడ్డు నిర్మాణం జాడకే లేదు



**సూర్య మల్లాపూర్**

విద్యకే మొదటి ప్రాధాన్యత కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాల కళాశాలలు అన్నవి ఉత్తమాటలేనా..? సకల వసతుల సర్కార్ బడి ఎప్పటికీ ప్రశ్నార్థకమేనా..? ఏండ్లు గడుస్తున్న నా గోడు ఆలకించే వారే లేరని మల్లాపూర్ మోడల్ స్కూల్ విలపిస్తుంది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు పాఠశాల ప్రారంభమై దాదాపు పదకొండు సంవత్సరాలు గడుస్తున్న వంట గది లేకపోవడంతో అన్ని రంగాల్లో అంభారన్నంటిన పాఠశాలలో గుడిసె' వేసుకుని వంట శాల నిర్వహించే పరిస్థితి ఏర్పడింది. ఏ అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాలకు వచ్చినా వంటగది నిర్మాణం చేపట్టాలని పలుమార్లు కోరినప్పటికి ఇన్నేండ్లకు కూడా వంటగది మంజూరు కాలేదు దీంతో వర్షంలో తడుస్తూ.. వేసవి మండుటెండలో కూడా (మిగతా 2లో)



## ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే

# లక్ష్యంగా ముందుకెళ్తా

- ఏరియా ఆసుపత్రి సేవలు ప్రజలు వినియోగించుకోవాలి
- త్వరలో అందుబాటులో పోస్టుమార్టం సేవలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

2 లో



సూర్య,వేములవాడ


## సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



Sugriv Sahani
Painter
Cell : 9008148057

Rajesh Sahani
Painter
Cell : 94408148057

SUGRIV ENTERPRISES

We do : Polish with paint, Deco paint, Wallputty, White wash all painting works

H.NO. 8-4-6/38, HANUMAN NAGAR, KARIMNAGAR-505001
E-mail : sugrivshahni111@gmail.com

# విజృంభిస్తున్న దోమలు..మంచం పట్టిన పల్లెలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వాతావరణ మార్పులు, ఒకపక్క వర్షాలు, మరోపక్క పారిశుధ్య నిర్లక్ష్యం వెరసి గ్రామాలలో ఒక్కసారిగా విష జ్వరాలు, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు పంజా విసురుతున్నాయి. దీంతో గ్రామాలలో ప్రజలు సతమతమవుతున్నారు. దీనంతటికీ కారణం అపరిశుభ్రత దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోవడం కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు పాగింగ్ కనీసం వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో ఒక్కసారి కూడా చేయకపోవడంతో దోమలు విలయతాండవం చేస్తున్నాయి. దీంతో ప్రజలు జ్వరాల బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూలు కడుతున్నారు మామూలు జ్వరం వస్తేనే వేలాది రూపాయలు లాగే ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డెంగీ వస్తే మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. టెస్టుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు.చివరికి డెంగీ సోకిందని ఆసుపత్రిలో అడ్మిట్ కావాల్సిందే ఇబ్బందులు తప్పవని రోగిని భయపెట్టడంతో డెంగీ జ్వరం ప్రమాదకరం కావడంతో బాధితులు ఆసుపత్రుల్లో చేరి వేలాది రూపాయలను చెల్లిస్తున్నారు.

### వైరస్ తోనే జ్వరాలు.

వర్షాకాలంలో వాతావరణం మారడంతో పాటు అంటువ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. దోమల నుంచి కంటికి కనిపించని వైరస్ లు.. బ్యాక్టీరియాలో ఈ సీజన్ లోనే వృద్ధి చెందుతాయి. ప్రధానంగా దోమకాటుతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. దోమ చిన్నదే కానీ దాని కాటు వల్ల వచ్చే వ్యాధులు మాత్రం చాలా ఉన్నాయి. డెంగ్యూ ,చికెన్ గున్యా ,మలేరియా, ఫైలేరియా, మెదడువాపు తదితర వ్యాధులన్నీ దోమల కుట్టడం ద్వారా వస్తాయి. సీజన్ వ్యాధులు వ్యాపిస్తుండడంతో వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్లో అధిక శాతం దోమ కాటు వల్ల వస్తున్నవే. ఈ కోలైన్. సాల్మొనెల్లా. రోటాసిస్ అనే వేల రకాల వైరస్లు బ్యాక్టీరియా నీరు, ఆహారంలో కలిసినప్పుడు అతిసార డయేరియా వ్యాధులు వస్తాయి. కొన్ని రకాల వైరస్ల కారణంగా నీళ్ల విరోచనాలతో పాటు విరోచనాలు కూడా వచ్చే అవకాశాలున్నాయి. గాలిలో తేమ ఎక్కువగా ఉండడం వర్షంలో తడవడం వంటి కారణాలతో జలుబుతో పాటు వైరల్ ఫీవర్లు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించుకుంటే ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

### తూతూ మంత్రంగా డ్రై డే.

మండల కేంద్రాలతో పాటు పల్లెల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఫ్రైడే -డ్రై డే అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ క్షేత్రస్థాయిలో నీ గ్రామాల ప్రత్యేక అధికారుల తో పాటు పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమానిర్వాహణలో చాలావరకు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. మండల కేంద్రాలతో పాటు పల్లె వాసులను పట్టిపీడిస్తున్న పారిశుధ్యలోపంపై మేలుకోకపోతే పల్లెవాసులు మంచం పట్టి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించింది. పారిశుధ్యం మెరుగునకు పటిష్ట చర్యలు చేపట్టే విధంగా సంబంధిత జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామాల్లో చొరవచూప పోవడంతో పారిశుధ్యం కారణంగా ఆయా గ్రామాల్లో ప్రజలు విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### విష జ్వరాల తో పలువురు మృతి.

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఇప్పటికే పలువురు విష జ్వరాలతో మృతి చెందారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు మేల్కొని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి శుభ్రపరిస్తేనే మెరుగుపడే అవకాశం ఉంది. దోమల నివారణకు పెద్ద ఎత్తున యాంటీ లార్వా ఆపరేషన్ మురుగు కాలువలు మురుగునీటి నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేయాలని అవసరమైతే పాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. దేశానికి పట్టుకొమ్మలైన పల్లెల్లో పారిశుధ్యం లోపించి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఈ డ్రై డే- ఫ్రైడే కార్యక్రమం విజయవంతం చేయాలని అధికార యంత్రాంగానికి సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేసి చర్యలు తీసుకోవాలి. రక్షిత మంచినీటికి అధిక ప్రాధాన్యతను ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని పారిశుధ్య సమస్య తలెత్త కుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామం లో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

### నియంత్రణ ఇలా..

దోమకాటు నియంత్రించాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, అధికారులు పదే పదే సూచిస్తున్నారు. దోమలు నియంత్రించాలంటే ఇంటిలోపల బయట నీరు నిలువ లేకుండా చూసుకోవాలి వారానికి ఒక్కసారైనా నీటి నిల్వలు లేకుండా ఇండ్లల్లో, వారంలో ఒకరోజు డ్రైడేను తప్పనిసరి పాటించాలి. వారానికి ఒక్కసారి నీటి గుంతల్లో కిరోసిన్ వేయాలి ఇంటి ఆవరణలో కొబ్బరి చిప్పలు ,కొబ్బరి బొండాలు, పాత టైర్లు, కూలర్లలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి. ఉదయము, సాయంత్రము ఇంటిలో కిటికీలు తలుపులు మూసి ఉంచాలి దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల బారిన పడకుండా దోమతెరలు తప్పని సరిగా వాడాలి. పంచాయితీ అధికారులతో మాట్లాడి తప్పనిసరి గ్రామంలో ఫాగింగ్ చేయించాలి.

# నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెనను పరిశీలించిన బిజెపి నాయకులు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల బిజెపి నాయకులు ఆదివారం రోజు స్తంభంపల్లి గంజి వాగు వద్ద గల నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెనను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెనను త్వరగా పనులు పూర్తిచేసేలా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బిజెపి చొప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మెరుపుల గంగాధర్ గౌడ్, బోగోజి గంగాధర్ చారి ,బిజెపి సీనియర్ నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి ,ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి



రాజూరి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తా

**సూర్య,వేములవాడ**

నియోజవర్గంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళు తున్నామని ఈ ఈ మేరకు పక్క ప్రణాళికతో ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి నీ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, పాలియేటివ్ కేర్, మేల్ వార్డ్ లు తనిఖీ చేశారు. ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. అనంతరం వైదులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దవాఖానలో ఎందరు వైద్యుల, సిబ్బంది పోస్టుల వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఎందరు కావాలో దవాఖాన బాధ్యులను ఆరా తీశారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో కావాల్సిన వసతులపై ఆరా తీసి, వాటికి కావాల్సిన వాటికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సీటీ స్కాన్ యంత్రం వాడుతున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా



అడిగి తెలుసుకున్నారు. దానికి కావాల్సిన ఏర్పాట్లపై వివరాలు తీసుకున్నారు. పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులో ఉన్నాయని విప్ స్పష్టం చేశారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని? గత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారు? ఇన్ పేషెంట్ ఎందరు అయ్యారు? క్యాంటీన్ నడుస్తున్నాదా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పోస్ట్ మార్టం చేసేందుకు కేటాయించిన గదిని విప్, కలెక్టర్ పరిశీలించారు. పోస్ట్ మార్టం సేవలు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళు తున్నామని ప్రకటించారు. గైనకాలజిస్ట్, ఈ ఎన్ టీ, ఎముకల, జనరల్ సర్జన్ వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆర్తో డాక్టర్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పూర్తిస్థాయిలో ఆపరేషన్లు కూడా చేస్తారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాలియేటివ్ కేర్ లో చికిత్స పొందుతున్న కోనరావుపేటకు చెందిన ఆడేపు చంద్రమౌళి, కనగర్తికి చెందిన ఈగ ముకుందంతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, వారికి కావాల్సిన పూర్తి వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని విప్ సూచించారు. వారి వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎంహెచ్ఓ వసంతరావు, డీసీహెచ్ఎస్ పెంచలయ్య, ఇంచార్జ్ సూపరిండెంట్ సంతోష్ చారి, డాక్టర్లు ప్రవీణ్, శ్రీనివాస్, వేములవాడ అర్బన్ తాసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకే 'ఆదర్శ'మ పాఠశాల..?

(మొదటి పేజి తరువాయి)

విద్యార్థులకు వంట చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఇప్పటికైనా వంట గది మంజూరు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పాఠశాల కనీసం పారిశుధ్య పనులకు కూడ నోచుకోక పోవటంతో పిచ్చి మొక్కలు, చెట్లతో నిండి అడవిని తలపిస్తుంది. తేళ్ళు, పాములు విషపూరిత కీటకాలతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఇది ఇలా వుంటే .. పాఠశాల దారి గతంలో పలుమార్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోయినప్పటికి తాత్కాలిక మరమ్మత్తులకే తప్ప శాశ్వత పరిష్కారానికి నోచుకోలేదు. వర్షం కురిసిన రోజు విద్యార్థులు ఇంటికి చేరే దాక తల్లిదండ్రులకు భయం భయమే.. రాష్ట్ర స్థాయి ర్యాంకు, ప్రతీసారి ట్రిబుల్ ఐటి సీట్లు, వంద శాతం ఉత్తీర్ణత కలిగి సుమారు 700 లకు పైగా విద్యార్థులు వున్న ఆదర్శ పాఠశాలను ఉన్నతాధికారులు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా మారింది. దీనిపై సుదూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు పలువిధాల విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వంట గది మంజూరు, రోడ్డు నిర్మాణం, పారిశుధ్య పనులు చేపడుతుందో లేదో వేచి చూడాలి.

# దళితుల పై కాంగ్రెస్ పార్టీకి వివక్ష ఎందుకు.... ?

**- జేడీఎస్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత నిధులను విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని, దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ కి వివక్ష ఎందుకని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఒక మాట.... ఎన్నికల తర్వాత మరో మాట ఇది కాంగ్రెస్ పరిస్థితి అని ఆయన అన్నారు. దళితుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్ము పై కాంగ్రెస్ పార్టీ ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, దళిత కుటుంబాలపై కాంగ్రెస్ పార్టీకి ఎందుకు వివక్ష ఆయన ప్రశ్నించారు. దళిత బంధు లబ్ధిదారులపై వెంటనే వివక్ష విడనాడి లబ్ధిదారుల ఖాతాలపై ఉన్న ఫ్రీజింగ్ ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళితుల పక్షాన పోరాటం చేసేందుకు సిద్ధమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్బిఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి సమ్మయ్య , బీసీ నాయకులు సంధ్యేల వెంకన్న పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామ కార్యదర్శి ప్రత్యూష రెడ్డి బదిలీపై వెళ్లగా గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు ఘనంగా సన్మానించారు. సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట మండలంలో అనేక మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీలు కావడం జరిగింది. అందులో భాగంగా జమ్మికుంట మండలం వెంకటేశ్వరపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష రెడ్డి ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి బదిలీ కాగా గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలం ఈ గ్రామంలో ప్రజల సహకారంతో పాలకవర్గ అండతో విధులు నిర్వహించానని, గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విధి నిర్వహణలో గ్రామపంచాయతీ సిబ్బందికి కార్యదర్శి పూర్తిస్థాయిలో సహకరించారని సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసాల సారయ్య, పుల్లూరు సారయ్య, కొమ్ము శ్రీనివాస్, కొండబాబు, బోయిని అంకుష్, బండారి శ్రీధర్, లింగారావు, సాగర్ రావు, కాంతారావు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఎల్ఓసి అందజేత

**సూర్య, హుజురాబాద్**



మోకాళ్ళ వ్యాధితో బాధపడుతున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి రాజమౌళికి శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి 75 వేల రూపాయల ఎల్ఓసిని ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అందజేశారు. తన శస్త్ర చికిత్సకు సహాయం చేసిన ప్రణవ్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య స్నేహితులంతా బడిపంతుల్లే

## - ట్రెండు మారినా ఫ్రెండ్ మారలే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అమ్మ అనే పదం తర్వాత అంతటి ఆత్మీయతను ధ్వనింపజేసే మాట స్నేహం.మనలా ఆలోచించి, గురువులా బోధించి,తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి స్నేహితుడు.అనుబంధాలకు ఆత్మీయతలకు చిరునామా స్నేహం.అనుభూతుల నెలవై - అనుభవాల కొలువై, వర్ణించడానికి వీలులేని - వెలకట్టడానికి సంఖ్యా శాస్త్రము సైతం సరిపోని", అందమైన భావన - అపురూపమైన దీవెన" స్నేహం. అలాంటి స్నేహానికి పనితీకగా నిలుస్తున్నారు గంగిపల్లి గ్రామ వాస్తవ్యులైన తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, ఆరెల్లి కుమారస్వామి, క్యాట నర్సయ్య, బుర్ర అంజయ్య, ముల్కల కుమార్, ఒడ్నాల శ్రీనివాస్(చెంజర్ల). మీరంతా బాల్య స్నేహితులు.బాల్య స్నేహితులంతా బడిపంతుళ్ళు గా స్థిరపడడం విశేషం.వీరంతా మండల,జిల్లా స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తీసుకోవడం గమనార్హం.తాళ్ల పెల్లి సంపత్ గౌడ్ గంగిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గా, ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా రాజకీయాలలో రాణిస్తున్నారు. కుమారస్వామి(చామన్ పల్లి హై స్కూల్) సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా,పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా,స్టేట్ రిసోర్స్ పర్సన్ గా పనిచేస్తున్నారు.నర్సయ్య గతంలో కరీంనగర్ జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసే ప్రస్తుతం పెద్దపల్లిలో శాయంపేటలో పనిచేస్తున్నారు. శ్రీనివాస్(గట్టు బతుకు హై స్కూల్),అంజయ్య(గర్రెపల్లి హై స్కూల్, పెద్దపల్లి) లు సైతం రిసోర్స్ పర్సన్స్ గా రాణిస్తున్నారు. ముల్కల కుమార్(యుపిఎస్ రేవెల్లి) గతంలో సోషల్ జిల్లా రిసోర్స్ పర్సన్ గా పనిచేసి, ప్రస్తుతం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా రెండవ



పర్యాయం కొనసాగుతున్నారు. కాకతాళియంగా జరిగిన వీరి పరిచయం స్నేహంగా మారి, ఒకే వృత్తిలో స్థిరపడడమే కాకుండా రిసోర్స్ పర్సన్స్ గా, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులుగా రాణిస్తూ,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా చిసేవలందిస్తూ, గ్రామ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్న వీరి పట్ల స్నేహితుల రోజున గ్రామస్తులు హర్షాతిరేఖాలు వ్యక్తపరుస్తున్నారు.

ఆనందాన్ని పంచేది
అనుబంధాన్ని పెంచేది
మల్లెల కన్నా తెల్లనిది
మంచు కన్నా చల్లనిది
బాధల్లో బరువు తగ్గించేది
బాధ్యతలను గుర్తెరిగించేది
మానవ విలువలను తెలిపేది
మానవత్వాన్ని నిలిపేది స్నేహం

**- ముల్కల కుమార్**

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు**



రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ నెలలో ఒకటి రెండు పర్యాయలు మిత్రులందరం కలిసి సరదాగా గడుపుతాం. ప్రతి సంవత్సరం విహారయాత్రలకు,తీర్థయాత్రలకు కలిసి వెళతాం. స్నేహితులతో కాలక్షేపం చేస్తూ రాజకీయాల్లో ఉండే ఒత్తిడిని అధిగమిస్తాను.

**- తాళ్ల పెల్లి సంపత్ గౌడ్**

**మాజీ ఉపసర్పంచ్, గంగిపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు**



### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఎ.ఐ.కె.ఎస్) జిల్లా అధ్యక్షులుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంది రవీందర్ రెడ్డి లు ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఎ.ఐ.కె.ఎస్) కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆదివారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఉమ్మెంతల రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా పొనగంటి కేదారి,చిగురుమామిడి మండలంనకు చెందిన కాంతల శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా రామడుగు, మనకొండూర్ మండలాలకు చెందిన ఉమ్మె%శీ%తల రవీందర్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, సైదాపూర్ మండలంనకు చెందిన కంది రవీందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శులుగా చిగురుమామిడి, శంకరపట్నం మండలాలకు చెందిన గడ్డం రాంరెడ్డి,బుచ్చయ్య, జిల్లా కోశాధికారిగా తిమ్మాపూర్ మండలానికి చెందిన కాంతాల తిరుపతి రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, వీరితోపాటు 17 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పశ్య పద్మ తెలిపారు.నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరంపనిచేస్తామని,రానున్న రోజుల్లో జిల్లాలో రైతు సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామని ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మకు సి.పి.ఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు.

### గోపాల్రావుపేటలో సినీ డైరెక్టర్ బోయపాటి శ్రీను పూజలు

**సూర్య చొప్పదండి**

రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలోని శివాలయంలో ఆదివారం ప్రముఖ సినీ డైరెక్టర్ బోయపాటి శ్రీను ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోపాలరావుపేట గ్రామానికి విచ్చేసిన బోయపాటి శ్రీను ను జాతీయ యువజన అవార్డ్ గ్రహీత అలువాల విష్ణు చిరు శాలువా కప్పి సత్కారించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కిరణ్ కుమార్, మహేశ్వర్, గ్రామ యువకులు కొలిపాక కమలాకర్, గుండి రాజేశ్వర్,కొలిపాక మల్లేశం, ప్రవీణ్, చందు, మనోజ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## అమరుల యాదిలో పాపన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

**- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి గౌడ్**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్మిక సంఘాల భవనంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ గీతకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో జరిగే రాష్ట్ర సామాజిక చైతన్య యాత్రలను కల్లుగీత కార్మికులను నాయకులను ప్రజాప్రతినిధులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు నివారణకు తక్షణమే సేఫ్టీమోకులు నియోజకవర్గానికి వంద కాకుండా నియోజకవర్గానికి వెయ్యి చొప్పున కల్లుగీత కార్మికులకు ఉచితంగా అందియాలని ద్విచక్ర వాహన సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కరీంనగర్ జిల్లా జిల్లా కేంద్రంలో నీరా మరియు తాటి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నక్లెస్ రోడ్ లో ఉన్నటువంటి నీరా కేపును తక్షణమే తాడి కార్పొరేషన్ కు అప్పజెప్పాలని అదేవిధంగా తాటి చెట్టు నుండి పడి ప్రమాదంలో చనిపోయిన కల్లుగీత కార్మికుల కుటుంబాలకు మరియు శాశ్వత వికలాంగులకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విధానాన్ని తొలగించాలని అన్నారు. తాటి ఈత చెట్లు నరికిన వారి పైన కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని సర్వాయి పాపన్న గుట్టలను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం అలుగునూర్ బ్రిడ్జి చౌరస్తా లో ఉన్న సర్వే పాపన్న విగ్రహానికి పూలమాలవేసి అమరుల యదిలో చైతన్య యాత్ర పోస్టర్ విడుదల చేశారు ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొమ్మిరే నవీన్ గౌడ్ ,చిగురుమామిడి మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం గౌడ్, గన్నవరం మండల కన్వీనర్ బుర్ర లక్ష్మరాజ్యం గౌడ్, మానకొండూరు మండల కన్వీనర్ మధ్య శ్రీకాంత్ గౌడ్, వీణవంక మండల కన్వీనర్ బాలసాని మహేందర్ గౌడ్ ,చొప్పదండి మండల కన్వీనర్ బూరుగు శ్రీకాంత్ గౌడ్, సైదాపూర్ మండల కన్వీనర్ తాళ్లపల్లి రాకేష్ గౌడ్, కేశపట్నం మండల కన్వీనర్ గాజుల శ్రీనివాస్ గౌడ్ , బుర్ర శ్రీనివాస్ గౌడ్ , ముంజ వెంకన్న గౌడ్ , పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్ ,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, బుర్ర సమ్మయ్య గౌడ్, వివిధ గ్రామాల గీతా కార్మికులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కొత్త ఢిల్లి లో అక్బర్ రోడ్ లొని ఏఐసీసీ కార్యాలయం లో ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ గరినీ మర్యాద పూర్వకంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు కలవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ%శీ% ముస్లిం మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్లో 3003 కోట్లు కేటాయించిదని చెప్పడం జరిగింది. తెలంగాణ సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు ఇమ్రాన్ ప్రతాప్. కరీంనగర్ జిల్లా, తెలంగాణ మైనారిటీలా అభివృద్ధి గురించి చెప్పడం జరిగింది. అందుకు ఇమ్రాన్ సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్, పేద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ %ాఖ% అక్బర్ అలీ ,జగిత్యాల జిల్లా చైర్మన్ సిరాజ్ మన్సూర్, సైఫుల్లా ఖలీద్,శిరాజ్ అజీజ్ మహేమోద్ ఖాన్, సలీం,జఫర్ షరీఫ్, ఫయాజ్, హుస్సేన్ 15 జిల్లాల జిల్లా చైర్మన్ లు కలవడం జరిగింది.

## ఉచిత షుగర్ పరీక్ష శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**



భగత్ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని భగత్ నగర్ చౌరస్తా, జ్యోతి నగర్ లోని %ఖణ=ూూ=ఖ% దగ్గర ఉచిత షుగర్ పరీక్ష శిబిరంలు ఏర్పాటు చేసి రెండు రోజులలో దాదాపుగా 200 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు చేసి , అందరికీ డయాబెటిక్ గురించి అవగాహన చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో భగత్ నగర్ అధ్యక్షులు సిరిపురం ప్రసాద్ కార్యదర్శి బాలరత్నం కోశాధికారి రామచంద్రం డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ ప్రసాదరావు, డయాబెటిక్ కోఆర్డినేటర్ రవీందర్ క్యాబి నెట్ మెంబర్ రాజిరెడ్డి క్లబ్ పూర్వ అధ్యక్షులు పెరుమారావ్, సభ్యులు శ్రీనివాస్ ,రమణ,జయానంద్ ,వీరస్వామి, ,రవికిరణ్, రవీందర్ ,సత్తయ్య లు పాల్గొన్నారు .

## నూతన కమిటి ఎన్నిక

**సూర్య తిమ్మాపూర్**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సైదాపూర్ మండలం నూతన కమిటీని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు, అందే వెంకటేశ్వరరావు నిర్వహణలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. నూతన కమిటీగా ఎన్నికైన వారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కార్యదర్శి సాంబారి, కొమురయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్, కార్యదర్శి, వంతడుపుల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా భీ ఉపాధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణయ్య , హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మాడుగుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు

**సైదాపూర్ నూతన కమిటీ**

సైదాపూర్ మండల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులుగా గొల్లపెల్లి కనకయ్యని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులుగా మారుపాక తిరుపతిని, ప్రధాన కార్యదర్శిగా కండే కరుణాకర్ ని, సుద్దాల నర్సింగ్ ని, బోడిగే ఆనంద్ ని, వస్తురి శ్రీనివాస్ ని, సహాయ కార్యదర్శులుగా బత్తుల లక్ష్మీనారాయణని, శ్రీ మట్టెల రవీందర్ ని, దూల సురేష్ ని సంయుక్త కార్యదర్శులుగా బత్తుల శ్రీనివాస్ ని, అశోక్ ని, పీ అశోక్ ని, కోశాధికారిగా పోడిశెట్టి కొమురయ్యని,కార్యవర్గ సభ్యులుగా గాదపాక కొమురయ్యని,మజ్జిగా పద్మయ్యని, గాదెపాక ఎల్లయ్యని, మొలుగురి ఐలయ్యని, శ్రీమాచమల్ల రాజయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**కొత్తపల్లి సూర్య**



విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన కొత్తపెల్లి పట్టణంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ యొక్క జీవితంలో అనుకున్న లక్ష్యసాధనాల దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలు వినియోగించవద్దని కుటుంబాలను రోడ్డు మీద పడి వేసి చిన్న బిన్నం చేయవద్దు అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల యొక్క ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు.



సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

సోమవారం 5 ఆగష్టు 2024 5


# అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లా

**-రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గ ప్రజల సమస్యలతో పాటు, తెలంగాణలోని క్రీడాకారులకు సంబంధించిన అంశాలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ శనివారం వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యలను తెలిపేందుకు ప్రభుత్వం తనకు అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదలను కప్పి పుచ్చుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులు అనేక అవస్థలు పడడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసాను కల్పిస్తూ జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్



పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 35 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, అలాగే అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. రామగుండం లో నూతన విద్యుత్ కర్మాగారం తో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజ్ ఠాకూర్ వివరించారు. రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ను ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, రైతు రుణమాఫీ భారత దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో క్రీడలను పూర్తిగా విస్మరించడం జరిగిందని, అసలు క్రీడలు అనేవి తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులకు దూరమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు, క్రీడాకారుల సమస్యలపై తాను అసెంబ్లీలో మాట్లాడిన అనంతరం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించడం సంతోషంగా ఉందని, అవసరమైతే ఒలంపిక్ క్రీడలు కూడా హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇచ్చేందుకు తయారు కాబోతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తఫా, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలి సంఘం మంథని నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య మంథని**



మంథని హమాలీ సంఘం నూతన అధ్యక్షునిగా అయిలి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మంథని పట్టణం స్థానిక హమాలి సంఘం కార్యాలయంలో ఎన్నికల అధికారిగా కాశెట్టి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా అయిలి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా ఐలి సతీష్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మంథని సంఘం కార్మికుల సమస్యల కోసం, వారి శ్రేయస్సు కోసం తాము కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, గౌరవ సభ్యులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీకి సంఘం కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గత వారం రోజుల క్రితం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ మహేందర్‌లని గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో డా. మహేందర్ తలకు తీవ్రంగా గాయాలు కాగా ఆదివారం పెద్దపల్లి మండలం నిట్టురు గ్రామంలోని వారి నివాసంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## సత్యాగ్రహ దీక్షను అడ్డుకోవడం సరికాదు

**-సింగరేణి క్వార్టర్స్ పోరాట పక్ష నాయకుడు తోట వేణు**

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలో అభివృద్ధి పేరిట సింగరేణి కంపెనీకి చెందిన 82 క్వార్టర్స్ తొలగింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కార్మిక కుటుంబాలు చేపట్టిన సత్యాగ్రహ దీక్షను అడ్డుకోవడం సరికాదని ఆ క్వార్టర్స్ పోరాటపక్ష నాయకుడు తోట వేణు అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణ ప్రధాన చౌరస్తాలో చేపట్టిన దీక్ష శిబిరాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య కాసేపు వాగ్వివాదం జరిగింది. అనంతరం తోట వేణు మాట్లాడుతూ తాను నాలుగు రోజుల క్రితమే మీ-సేవలో చలానా కట్టి పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, పోలీసులు ఉద్దేశపూర్వకంగానే అనుమతిపై జాప్యం చేశారని ఆరోపించారు. సభ పెట్టుకోవడం, నిరసన తెలుపుకోవడం ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని , చట్టాలను అమలు చేయాల్సిన పోలీసులే ఏకపక్షంగా నిరసనలను అడ్డుకోవడం సరికాదని అన్నారు. దాదాపు రెండు గంటల పాటు పోలీసులకు బాధితులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకోవడంతో అదనపు పోలీసు బలగాలు రావడంతో విషయం సద్దుమణిగింది. పోలీసులు తన అనుమతి దరఖాస్తుపై ఏ నిర్ణయం తీసుకోకుంటే, తాను హైకోర్టును ఆశ్రయిస్తానని తోటవేణు తెలిపారు. దీక్షా కార్యక్రమం వాయిదా వేసిన అనంతరం మౌన ప్రదర్శనగా నిరసనకారులు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో మాదాసు లక్ష్మయ్య, పోతరాజు, భాస్కర్, నరసింహారాజు, రమేష్, శంకర్, శ్రీనివాస్, జావేద్, దేవా వెంకటేష్, కిరణ్ జీ, పాషా, ఠాగూర్, దబ్బెట సతీష్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, శ్యామ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి / సుల్తానాబాద్**



కరీంనగర్ పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సుల్తానాబాద్ మండలంలో జరిగింది. ఈ కార్యక్రమానికి 300 మంది ఫోటో వీడియో గ్రాఫర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ , తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి , మై విలేజ్ షో అనిల్ , జిల్లా అధ్యక్షులు సిరి రవి , ఫోటో ఫోరం నిర్వాహకులు శశాంక్ , జిల్లా సలహాదారులు సాన అశోక్ , జిల్లా సెక్రెటరీ తుమ్మ చందు, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు కొప్పుల కనకారావు , సెక్రెటరీ రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఫోకస్ శ్రీనివాస్ ,మిట్ట రాము ,మాటూరి రంజిత్, మహిళా ఫోటోగ్రాఫర్స్ స్రవంతి, స్రవంతి, లక్ష్మి తదితరులు ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## రామిని తిరుపతమ్మ నేత్రాలు సజీవం

**- నేత్రదానంతో ఇద్దరికి చూపు..**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామ నివాసినీ రామిని తిరుపతమ్మ (67) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు ,చిదురాల శ్రీనివాస్ లు ,నిత్యం యోగ సాధన సభ్యులైన వారి కుమారులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో నేత్రాల సేకరణ చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ పంపించారు.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త రాజవీరు కుమారులు కోడండ్లు శ్రీనివాస్-మమత.శ్రీధర్ -సుమలత లకు, కూతురు అల్లుడు యాంసాని పద్మ-శ్రీనివాస్ కు , సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,చిదురాల శ్రీనివాస్ లకు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్య దర్శి వాసు ,జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాల ని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో బుధవారం చేపట్టిన మహ ధర్నాలో పాల్గొన్నా సందర్భంగా మాస్ జిల్లా అధ్యక్షులు అంబాల నరేష్ ఆధ్వర్యంలో మాస్ వ్యవస్థపాక అధ్యక్షులు బొంకూరి కైలాసంకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో అక్కపాక తిరు పతి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, అంబేద్కర్ సీనియర్ నాయకులు చాట్ల అమర్,కలువల మల్లేష్,వడ్డేపల్లి తిరుపతి, దాబ్బేటా చంద్రకళ, మరియు నాయ కులు బొంకూరి సునీల్, చాట్ల శంకర్, సినియర్ నాయకులు మాస్ నాయ కులు ముప్పిడి శ్రీనివాస్, చాట్ల ఆషాద్రి, కండె కరుణాకర్,అలువాలా ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**సూర్య సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి- మంథని ప్రధాన రహదారి రామగిరి మండలం సెంటినరీ కాలనీ వద్ద రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను శనివారం తనిఖీ చేశారు. వాహనాల డాక్యుమెంట్స్ మరియు లైసెన్స్ హెల్మెట్ తదితర వాటిని తనిఖీ చేశారు. అలాగే ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలని ఎస్సై సందీప్ అన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ రాంబాబు మరియు లఖన్ తదితరులు ఉన్నారు.

## కరాటే లో విద్యార్థి కి గోల్డ్ మెడల్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి ట్రినిటి పాఠశాల చెందిన కొలిపాక అభిజ్ఞ కు కరాటే లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గోల్డ్ మెడల్ గెలుపొందారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేయర్ సునీల్ రావు చేతుల మీదుగా మెమెంటో అందించారు. ఈ కార్యక్రమంలో అభిజ్ఞ తండ్రి కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, ఉపాధ్యాయులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో గంగపురి ఓడేడు క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన దండే పోచం కు తీవ్ర గాయాలయ్యాయి. మంథని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంథని నుండి హైదరాబాద్ కు వెళ్లే క్రమంలో ఢీకొని గంగాపురి మూలమలుపు ఈ వద్ద ప్రమాదం సంభవించింది. ముత్తారం నుండి మంథని కి ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చుని వస్తున్న పోచం వాహనానికి బస్సు తగలడంతో వెనుక కూర్చున్న దండు పోచంకు కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి.క్షతగాత్రులను మంథని సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## కోడి పందాల రాయుళ్ల పట్టివేత

**సూర్య సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామ శివారులో కోడి పందెం ఆడే వాళ్ళని పట్టుకుని రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మామిడాల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వాధీనం చేసుకున్న రెండు పందెం కోడి పుంజులకు మంథని కోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 06 వ తేదీ (మంగళవారం) రోజున ఉదయం 11:00 గంటలకు కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో వేలం పాట నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొని కోడి పుంజులను కైవసం చేసుకోవచ్చని తెలిపారు.

# ప్రోటోకాల్ పేరుతో లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

## - ఎన్నికల హామీలు కాంగ్రెస్ అమలు చేయాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల ఆధిపత్యం కోసం కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రోటోకాల్ పేరిట పంపిణీ చేయకుండా సంవత్సర కాలం పాటు కాలయాపన చేసి ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకుండా ఉండడం మూలంగా చెక్కుల నిర్ణిత గడువు ముగిసి మళ్లీ పక్షం రోజుల క్రితం కొత్త చెక్కులు వచ్చినప్పటికీ పంపిణీకి చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రోటోకాల్ పేరుతో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే చెక్కులు పంపిణీ చేయాలని, వారం రోజుల్లో పంపిణీ చేయని యెడల లబ్ధిదారులతో కలిసి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలో కాలిపోయిన గుడిసె బాధితులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ పేరుతో దేశవ్యాప్తంగా ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ధారాదత్తం చేసిందని, 200 బొగ్గు బ్లాక్ లను



ప్రైవేటుపరం చేసిందన్నారు. దేశంలో నిరుద్యోగం తారస్థాయికి పెరిగిందన్నారు. దేశభక్తి ముసుగులో దేశ సంపదను ప్రైవేట్ పరం చేస్తూ మతోన్మాద రాజకీయాలు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకం ద్వారా ఖరీఫ్ సీజన్ గాను ఎకరానికి రూ. 7500 రైతుల అకౌంట్ లో వేయాలని, వ్యవసాయ కూలీలకు 12వేలు, కౌలు రైతులకు 15వేలు నేరుగా అకౌంట్ లో వేయాలన్నారు. ఎలాంటి కొర్రీలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, ఎవరికి కేటాయించకుండా నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి 200 గజాల స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ భృతి రూ. 3116 ప్రతి నిరుద్యోగి అకౌంట్ లో వేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఈ రాష్ట్రంలో ఇవ్వలేదని, లక్షలాది కుటుంబాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలకు దూరమవుతున్నారని అన్నారు. వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని, రైతు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ రూ. 500 ప్రకటించి అమలు చేయాలన్నారు. ఆన్ లైన్ ఇబ్బందులతో గృహజ్యోతి పథకానికి అర్హులు కానీ వారందరికీ గృహ జ్యోతి అమలు చేయాలని, ధరణి భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రైవేట్ హాస్పిటల్ లో దోపిడీని అరికట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయని, వెంటనే జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెల్మారెడ్డి రాజిరెడ్డి, నాయకులు మైదంశెట్టి యుగంధర్, కుమార్ స్వామి పాల్గొన్నారు.

## కవులను కళాకారులను సన్మానించుకోవడం మన బాధ్యత...

### - ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రముఖ కవి,రచయిత,దాశరథి అవార్డు గ్రహీత జూకంటి జగన్నాథంకు నాగుల మల్లయ్య స్మారక పురస్కారాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అంది ంచారు. సిరిసిల్ల నాగుల మల్లయ్య 37వ వర్ధంతి వేడుకలను పురస్కరి ంచుకొని సిరిసిల్ల మాన్య ఫంక్షన్ హాల్ లో స్మారక పురస్కారాన్ని ఈరోజు అందించారు.ప్రముఖ కవి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జూకంటి జగనాథంకు నాగుల మల్లయ్య స్మారక పురస్కారాన్ని అందిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.నాటి కాలంలో నాగుల మల్లయ్య సామాజిక రుగ్మతలు తొలగించేందుకు ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు,భూస్వామ్య పెత్తం దారులపై పోరాడిన వ్యక్తి అని కొని ఆడారు. మరోవైపు బీసీలను ఐక్యం చేయడానికి నాగుల మల్లయ్య ఎల్లలేని కృషి చేశాడని గుర్తు చేశారు. ఆనాడే బీసీ నాయకునిగా నాగుల మల్లయ్య ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే ఈరోజు తనకు నాలుగు సార్లు పోటీ చేసే అవకాశం ఉండేది కాదని ఆది శ్రీనివాస అన్నారు.75 సంవత్సరాల స్వతంత్రంలో మొట్టమొదటిసారిగా బీసీగా తనకు అవకాశం వచ్చిందని గుర్తు చేశారు.బీసీ వర్గానికి సంబంధించిన వారు ఉంటే సమన్యాయం జరుగుతుందని,అవకాశాలు దక్కుతాయని గ్రహించి స్థానికులు తనకు విజయం చేకూర్చాలని గుర్తు చేశారు.సిరిసిల్ల,వేములవాడ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని ధార్మిక కార్మిక క్షేత్రం సంక్షేమంలో అగ్రగామిగా ఉండేలా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగుల మల్లయ్య స్మారక పురస్కారాల కమిటీ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,కన్వీనర్లు ఎండి సలీం,నాగుల సంతోష్ కుమార్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పదండి ప్రకాష్,సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య,వార్డు కౌన్సిలర్ పత్తిపాక పద్మ పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ కు క్షీరాభిషేకం చేసిన దళిత నాయకులు

**సూర్య ముస్తాబాద్**

పార్లమెంట్ లో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా గూడెం గ్రామము అంబేద్కర్ యువజన సంఘం మాదిగ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ కు క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈసందర్భంగా కొమ్ము బాలయ్య మాట్లాడుతూ30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటాలు చేసిన కృషి ఫలితంగా ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ఆమోదం తెలపడము జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము బాలయ్య,కృష్ణ,సడిమేల బాలయ్య, అశోక్, బాబు ,మహేందర్, రాజు, దేవయ్య,శంకర్,కిషన్,బట్టు రాజయ్య, రాములు, దేవయ్య, బుధయ్య, రాకేష్, రణధీర్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.



## 72 లక్షలకు చేరిన కుంకుమ పూజలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో లోక కళ్యాణార్థం చేపట్టిన కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన కార్యక్రమం మూడవ రోజు దిగ్విజవంతమైంది.మహిళలు భారీగా తరలివచ్చి కుంకుమార్చనలో పాల్గొన్నారు.సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీరాజశ్యామలశ్రీ వారాహి సహిత,శ్రీ లలితా త్రిపుర సుందరీ,శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీనారాయణ దేవాలయాల 3వ వార్షికోత్సవం సందర్భముగా కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన పూజలు జరుగుతున్నాయి.మూడవ రోజు మహిళలు భారీగా తరలివచ్చి ఈ కుంకుమార్చనలో పాల్గొన్నారు.రమేష్ పంతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.లోక కళ్యాణార్థం, సిరిసిల్ల పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ కాంక్షిస్తూ ఈ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు రాచ సాగర్ గురుస్వామి తెలిపారు. మూడు రోజులలో సుమారు 72 లక్షల కుంకుమ పూజలు పూర్తయ్యాయి.ఈనెల 9 వరకు కుంకుమార్చన కార్యక్రమం కొనసాగనుంది.ఈ కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.శ్రీ లలితా సేవా సమితి వారు వచ్చిన భక్తులకు సకల మర్యాదలు చేశారు.

## కార్యదర్శికి సన్మానం

**సూర్య మల్లాపూర్**

మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో పంచాయతి కార్యదర్శిగా ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి బదిలీ పై వెళుతున్న దౌడ ప్రవీణ్ ను చిట్టాపూర్ బిజెపి గ్రామశాఖ ఆద్వర్యంలో శాలువతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు తెలిపి. నూతన భాధ్యతలు స్వీకరించిన రుత్త అశోక్ కు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అబ్బూరి నవీన్ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి దండుగుల అంజిరాజ్, బూత్ అధ్యక్షులు గుజ్జేరి విజయ్, కుంట జీవన్ రెడ్డి, కొండ గణేష్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి సీమల ప్రశాంత్, మైస రాజ్ కుమార్, గడప శశి, బోల్లం శ్రీకాంత్, రాజేందర్ పాల్గొన్నారు.

## బీసీలకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్ర చట్టసభల్లో బీసీలకు 50 శాతంతో పాటు బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ పెంచాలని, దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని ఈనెల 7న పంజాబ్ లోని అమృత్సర్ లో తలపెట్టిన ఓబీసీ అఖిల భారత మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీల ఐక్యత కోసం ఈనెల 7న పంజాబ్ లోని అమృత సార్ లో తలపెట్టిన ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హనుమాన్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 543 మంది ఎంపీలలో బీసీలు 80 మంది మాత్రమే ఉన్నారని,తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాల్లో కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని అన్నారు.చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ లేక వెనుకబడిపోయారని గుర్తు చేశారు.బిజెపి ప్రభుత్వం పదేళ్లలో బీసీలకు అన్యాయం చేసిందని బీసీ వానిని గల్లి నుండి ఢిల్లీ వరకు వినిపించేందుకే ఈ మహాసభ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బిసి కులగణన,బీసీ మంత్రిత్వ శాఖను,మహిళలకు సబ్ కోటను ఏర్పాటు చేసి 50% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్లు ఇచ్చిన హామీ ప్రకారం బీసీల కులగన చేపట్టాలని హనుమాన్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీరవేని మల్లేశం యాదవ్, కంచర్ల రవి గౌడ్,తడుక కమలాకర్,కందుకూరి రామ గౌడ్,కోడం రవీందర్, కొండ విజయ్,తిరుపతి, శ్రీనివాస్,బచ్చు ప్రసాద్, శ్రీధర్,వడ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా విద్యకు ఎంపికైన విద్యార్థినిని అభినందించిన ప్రణవ్

**సూర్య, వీణవంక**



పట్టుదల ఉంటే మనిషి ఏదైనా సాధిస్తాడని, దానికి వీణవంక మండలంలోని మామిడాల పల్లి గ్రామానికి చెందిన మూల పావని నిదర్శనమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామానికి చెందిన పావని మూల సంపత్ రెడ్డి - రమా ల రెండవ కుమార్తె కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ లో బీఎస్సీ (హార్టికల్చర్) పూర్తి చేసి అమెరికా లో ఎమ్ఎస్ చదవడం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అత్యధిక ప్రతిభ కనబరిచిన ఆమెకు సంవత్సరానికి 55.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నందున ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి అర్హత సాధించిన తీరును తెలుసుకొని శాలువాతో సన్మా నించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా లో విద్యను పూర్తి చేసిన తర్వాత మన రాష్ట్రంలో సేవలందిం చాలని సూచిం చారు. ప్రణవ్ వెంట మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మ్యాక వీరయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లా రెడ్డి తో మాజీ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, సతీష్ గౌడ్, నల్ల కొండల్ రెడ్డి, తిరుమల్, వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా కాంగ్రెస్ జెండా పండుగ

**సూర్య సిరిసిల్ల టౌన్**



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మద్దతుతో రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేస్తామని,సిరిసిల్ల బల్దియాపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని 2,13,14, 15,27 వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండాలను సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం కాంగ్రెస్ పార్టీ జెండా పండుగల్ని నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి సిరిసిల్ల మున్సిపల్ పై పార్టీ జెండా ఎగరవేస్తామని కేకే తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తి చేస్తున్నామని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,500 రూపాయలకే వంటగ్యాస్, ఉచిత విద్యుత్తు,వడ్డీ లేని రుణాలను అందిస్తూ మరోవైపు ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు.రైతులందరికీ ఆగస్టు 15లోగా 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి,ప్రకాష్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య, లక్ష్మీనారాయణ,కత్తెర దేవదాస్,వెంగళ లక్ష్మీ నరసు,నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్,చొప్పదండి లలిత తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయానికి 50 కోట్లు కేటాయించడంపై కాంగ్రెస్ నేతల హర్షం

## - రాజన్నకు 50 కోడెలతో మొక్కు చెల్లించిన నాయకులు

**సూర్య, వేములవాడ:**

వేములవాడ రాజన్న ఆలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లు కేటాయించిన సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ఇష్టమైన కోడె ముక్కులను కాంగ్రెస్ పార్టీ తరపున 50 కోడెలను కట్టేశారు. వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కేవలం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తోనే సాధ్యమని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లిపోయిన 20 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన వీటిడిఏ సమావేశం ఏర్పాటుచేసి తిరిగి పోయిన నిధులను తెప్పించిన ఘనత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి దక్కుతున్న అన్నారు. వేములవాడ రాజన్న అభివృద్ధికి మొన్న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ పుస్తకాల్లో 50 కోట్లు కేటాయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పాలకుల అసమర్ధత వల్ల వేములవాడ రాజన్న దేవాలయం అభివృద్ధిలో



వెనుకబడిపోయిందని, వాళ్లలాగా గొప్పలకు పోయి ఏడ వంద కోట్లు కేటాయిస్తామని ఏనాడు అనలేదని, కానీ బడ్జెట్లో 50 కోట్లు కేటాయించి వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై మాకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాలలో సిరిసిల్ల జిల్లా మాజీ మంత్రి సిరిసిల్ల ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ యాదాద్రి ని అభివృద్ధి చేశాం అనడం చూస్తే హాస్యాస్పదంగా ఉందని సాక్షాత్తు మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా మంత్రిగా ఉండి మీ పక్క నియోజకవర్గమైన వేములవాడ రాజన్న కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజన్న ఆలయ ఆవరణంలో మాట్లాడుతూ నా లగ్గం ఇక్కడే అయింది 100 కోట్లు కేటాయిస్తానని రాజన్న భక్తులను మోసం చేశారన్నారు. మొన్నటి రోజున వేములవాడ పట్టణంలో కొందరు ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సబిత ఇంద్ర రెడ్డికి వైయస్ రాజశేఖర్ రెడ్డి కల్పించి తనను మంత్రిగా చేశారని కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉంటే పార్టీని వదిలేసి వేరే పార్టీలోకి వెళ్లిందని గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం భారీ ఉనికి కోసమే ఆందోళన చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాజన్న ఆలయంతో పాటు వేములవాడ పట్టణాన్ని, వేములవాడ నియోజకవర్గాన్ని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకట స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, ధూమ్ మధు, నామాల లక్ష్మీరాజం, ముప్పిడి శ్రీనివాస్, తోట రాజు, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, నాగుల విష్ణు, సూగూరి లక్ష్మి, వసాది కృష్ణ, దాడి మల్లేశం, నేరెళ్ల శ్రీధర్, అంబాటి చంద్రశేఖర్, దళిత కుమార్, కొక్కుల బాలకృష్ణ, కుతాడి రాజేశం, పోతుగంటి వెంకన్న ఉన్నారు.

# వస్త్ర పరిశ్రమ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ కు వినతి

**సూర్య, వేములవాడ**



వస్త్ర పరిశ్రమ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వేములవాడ పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను కలిసి సిరిసిల్ల పవర్ లూమ్ యజమానులు, ఆసాములు ఆదివారం వినతి పత్రం అందజేశారు.. వారి వెంట హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ శాఖ ఏడీ సాగర్ ఉన్నారు.

# ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాద

## - ఎస్ఐ పృథ్విధర్ గౌడ్

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రం మండల లో ఆటో డ్రైవర్ లతో ఎస్సై పృథ్విధర్ గౌడ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు .నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులను తీసుకెళ్లాలని తెలిపారు.ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ డ్రైవర్ లైసెన్స్. సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య , బ్లూ కొట్ సిబ్బంది కోఠి,సాయిలు ఉన్నారు.

# ఘనంగా ఫ్రెండ్స్ షిప్ వేడుకలు

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ షిప్ డే వేడుకలు క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈవేడుకల్లో క్లబ్ అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు రంగు అంజయ్య ,ప్రధానకార్యదర్శి సామల గణేష్, సంయుక్త కార్యదర్శి ముక్క శ్రీనివాస్, కోశాధికారి జుకంటి శివ శంకర్, సంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల భూపతి, చిట్యాల రత్నాకర్,రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



# లిఖితను ఘనంగా సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం..

**సూర్య, బోయినపల్లి**

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశాలకు ఎంపికైన మొగులోజీ లిఖితను మండల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేటలో నాలుగో తరగతి ప్రవేశానికి మండల కేంద్రానికి చెందిన మొగులోజి మానస గంగ చారి కూతురు లిఖిత ఎంపిక అయింది. 60 సీట్లు మాత్రమే ఉండే స్పోర్ట్స్ స్కూల్ లోఎంపిక కావడానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పలువురు విద్యార్థులు పోడిపడ్డారు ఇందులో లిఖిత ప్రతిభ తో రాష్ట్రంలో 18 ర్యాంకు సాధించింది. దీంతో విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన ముద్దుబిడ్డ అయినా లిఖితను బోయినపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వగృహంలో లిఖితను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఉదారి నరసింహా చారి మాట్లాడుతూ లికిత స్పోర్ట్స్ స్కూల్లో సీట్ సాధించడం తమకు గర్వకారణంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మంచి స్థానం సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు వుదారి నరసింహా చారీ,మండల ప్రధాన కార్యదర్శి పాళోజు జగ దిశ్వర చారీ,కోశాధికారి బోగోజీ గంగాధర్ చారీ, మొగులో జి గంగచారీ, బొగోజీ భూమయ్య, మోగులో జి లక్ష్మి నారాయణ, మొగులోజి లక్ష్మి రాజం,అక్కపల్లి శంకరయ్య, ఊదారి రమేష్,బూరుగుపల్లి రమేష్, బోగోజి ప్రసాద్, బొగోజి శేకర్,మొగులో జు లచ్చయ,సదానంద చారీ,సంగెం శ్రీను, కుంబోజ్ లక్ష్మణ్, నాగ సముద్రం లక్ష్మణ్ తది తరులు పాల్గొన్నారు.

# గంజి వాగు వద్ద తాత్కాలిక రహదారికి మరమ్మత్తులు

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి వేములవాడ ప్రధాన రహదారిపై ఉన్న గంజి వాగు పై హై లెవెల్ వంతేన నిర్మిస్తుండడంతో తాత్కాలికంగా రాకపోకల కోసం ఏర్పాటుచేసిన రహదారి ఇటీవల వారం రోజులుగా కురిచిన వర్షాలకు తెగిపోవడంతో మూడు రోజుల నుండి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా మాజీ సర్పంచ్ అక్కనపల్లి జ్యోతి కరుణాకర్ లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెల్లగా పంచాయత్ రాజ్ ఈఈ, డిఈ, ఏఈ లు స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి మరల రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. అక్కనపల్లి కరుణాకర్ పనుల వద్దకు వెళ్లి పనులను పరిశీలించి వెంటనే రాకపోకలు జరిగేలా చూడాలని అన్నారు. అలాగే నిర్మాణం లో ఉన్న హై లెవెల్ వంతెనను త్వరగా నిర్మించేలా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు. కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డును స్పందించి వెంటనే బాగు చేయించిన అధికారులకు మాజీ సర్పంచ్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి కరుణాకర్, అక్కెనపల్లి మధుకర్, పులి అంజయ్య, అక్కెనపల్లి అజయ్, తంగళ్ళపల్లి లక్ష్మణ్ , చంద్రగిరి రమేష్, కొట్టే పెల్లి శేఖర్, అక్కెనపల్లి పరశురాములు, పులి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సిపిఎల్ టోర్నమెంట్

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో జరిగిన సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది, ఈ క్రీడల్లో హరీష్ లెవన్ మొదటి బహుమతి గెలుపొందగా 20000 నగదును షీల్డ్ తెరాస యువజన విభాగం నాయకులు ఈర్లపల్లి రాజు అందజేశారు, అలాగే చిరు లెవెన్ కు రెండవ బహుమతి 10000 నగదును షీల్డ్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో యువత రాణించాలని అందుకు తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు, వీరితోపాటు క్రీడల నిర్వహణకు మ్యాకల ఎల్లయ్య, మ్యాకల పర్శరాములు రూపాయలు ఐదువేల చొప్పున అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి కరుణాకర్, బాణాల రవీందర్ రెడ్డి, దాసు, తంబిరి నరేష్, నక్క లక్ష్మణ్,, బుర్ర రవీందర్ తోపాటు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడ నిర్వాహకులు అక్షయ్, గడ్డం అని ల్, మొకేలే విజయేందర్,హమీద్, ముత్యాల హరీష్ పాల్గొన్నారు.

# నేత కార్మికునికి అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించాలి

## - సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరాయి.సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.బ్రతుకు భయంతో కొట్టు మిట్టాడుతున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరాయి.ఈ దీక్షలకు సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్గిపెట్టలో చీరలు నేసిన కళా నైపుణ్యం కలిగిన సిరిసిల్ల నేత కార్మికులు ప్రస్తుతం సంక్షోభంలో ఉండడం బాదేస్తుందన్నారు.చేతివృత్తుల వారిని వెనక్కి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్కరి ప్రయోజనం కలిగే విధంగా బడ్జెట్ రూపొందించాలి తప్ప గంపగుత్తగా ఉండకూడదని అన్నారు.నిండు శాసనసభలో ప్రజా సమస్యలు పక్కనపెట్టి ఒకరినొకరు తిట్టుకోవడానికి సమయం అంతా వృధా అవుతుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు ఇస్తున్న విద్యుత్ సబ్సిడీని యధావిధిగా కొనసాగించాలని నాలుగవ కేటగిరీ కింద ఉంచాలన్నారు.ఎప్పుడు అవకాశం దొరికిన తాను అసెంబ్లీలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మనుగడ కోసం చర్చిస్తానని సాంబశివరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ మరియు యజమానులు తాటిపాముల దామోదర్,వెల్దండి దేవదాస్,ఏనుగుల ఎల్లయ్య, సిఐటియు నాయకులు ముషం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో ఉరివేసుకొన వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కుడుదుల కొమురయ్య(70) అనారోగ్యంతో ఇంటిముందు ఉన్న మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు .మృతునికి భార్య కేతమ్మ ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు కొడుకులు గతంలోనే చనిపోయారు .అనారోగ్య సమస్యల వలన ఆత్మహత్య చేసుకున్నట్లు కొమురయ్య భార్య కేతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై పృధ్విధర్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కళావైభవాన్ని చాటిచెప్పిన అల్ఫోర్స్ త్రిల్ 2024

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సాంస్కృతిక కార్యక్రమాలతో నూతన ఉత్సాహం కలుగుతుందని, వివిధ కార్యక్రమాలను చాలా ఉషారుగా పూర్తి చేయవచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. వరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఒక ప్రవేట్ వేడుక మందిరంలో ఆకాశమే హద్దుగా త్రిల్ పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనారు. అంతకు ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూల మాల వేసి సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చాలా మంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని ,అనుకున్న లక్ష్యాలను చాలా సులభంగా ఛేదిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు తరగతి గదుల్లో చాలా ఉత్తమంగా వ్యవహరించి, శ్రద్ధతో, ఏకాగ్రతతో అధ్యాపకులు భోదించే విషయాలను సమగ్రంగా విని విశ్లేషించుకోవాలనికోరారు. తల్లిదండ్రులు వారి పిల్లిలకు కావల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రషేనిలో నిలుపేందుకు ప్రోత్సాహం అందించి సాధించే దిశగా పయనించాలను సూచించారు. మన దేశం నుండి రాష్ట్ర ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తు విద్యార్థులను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తూ వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నారని చెప్పారు. వివిధ పనులకు ఆకర్షితులై ఉజ్వల భవిత్ను వృదా చేసుకోవద్దని చెప్పారు. చిన్ననాటినుండే ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి ప్రతీకగా ఉండాలని చెప్పారు.గత 35 సంవత్సరాలుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిర్విరామంగా నారటకంగా కృషి చేస్తున్నదని, విద్యాభివృద్ధికై నూతన ఒరవడిని సృష్టిస్తు సమాజంలో వెలుబడుతున్న మార్పులకు అనుగుణంగా, ప్రవేశపెడుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడమే కాకుండా సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తు నూతన అధ్యాయాలకు భీజం పోస్తున్నదని హర్షం వ్యక్తం





చేశారు. విద్యార్థులను అన్ని రకాలుగా అభివృద్ధి పరచడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మైసమ్మ... ఓమైనమ్మ, జయ్ సియరామ్ జయ్ జయ్ సియరామ్, అబ్బనీతీయని దెబ్బ. స్నేహాన్నికన్న మిన్న. చలియా చలియా... వృత్యాలు చాలా అలరించాయి, మన దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులను డా.వి.నరేందర్ రెడ్డి చాలా గొప్పగా సన్మానించారు.ముఖ్యంగా తల్లిదండ్రుల వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి లక్ష్యాలను సాధించే విధంగా ప్రేరేపించి ముందంజలో నిలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్,సెస్ చైర్మన్, అధికారులు,పవర్ లూమ్ యజమానులు, ఆసాములతో ఆదివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పవర్ సబ్సిడీ,కోర్టులో కేసు, ఎస్ఎస్ఐ యూనిట్ల అంశాలపై చర్చించారు. అనంతరం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారం పై రాష్ట్ర



ప్రభుత్వం సానుకూలంగా ఉందని,సమస్యల పరిష్కారానికి సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఇప్పటికే బతుకమ్మ చీరల బకాయిలు విడుదల చేసిందని గుర్తు చేశారు.స్కూల్ యూనిఫాం, క్లాత్ ఆర్డర్ ను కూడా అందజేసిందని అన్నారు.కోర్టు పరిధిలో ఉన్న అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.ఇదే విషయమై పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రితో చర్చించానని గుర్తు చేశారు.ఇతర రాష్ట్రాల్లో పవర్ లూమ్ పరిశ్రమకు అందిస్తున్న రాయితీలు ప్రోత్సాహలపై ప్రభుత్వానికి నివేదిస్తామని భరోసా కల్పించారు. ఇదే విషయమై మరోసారి చర్చిస్తామని విప్ ప్రకటించారు.పవర్ లూమ్ పరిశ్రమలో విద్యుత్ సబ్సిడీ సమస్య పరిష్కరిస్తామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ శాఖ ఏడీ సాగర్, పవర్ లూమ్ యజమానులు,ఆసాములు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ లో చేరాను

### - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరానని, ప్రతిపక్ష నాయకుల మాటలు పట్టించు కునే అవసరం లేదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్ లో ఆదివారం జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 247 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 58 లక్షల 20 వేల 500 రూపాయల విలువగల చెక్కులను,57 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 6వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ హయాం లో రేవంత్ రెడ్డీ నాయకత్వం లో సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తాం రెట్టింపు నిదులు తీసుకువస్తాం అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు సైతం డబల్ బెడ్ రూం ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.దేశ చరిత్ర లోనే రైతులను అప్పుల భాద నుండి విముక్తి కోసం ఏక కాలంలో 31 వేల కోట్ల తో ఒక్కో రైతు కుటుంబానికి 2 లక్షల రైతు రుణ మాఫీ చేయటం ఒక సువర్ణ అధ్యాయం అని అన్నారు. బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి,ప్రాజెక్ట్ లకు,సంక్షేమ పథకాలకు పెద్ద పీఠ వేశారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే సిఎం సహాయ నిధి చెక్కులను అత్యధికంగా జగిత్యాల లో పంపిణీ చేశామని,నాయకులు, కార్యకర్తలు సహకారం తో సాధ్యం అయింది అని అన్నారు.

## శ్రీశ్రీశ్రీ తాపాల లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల కరపత్రల ఆవిష్కరణ ఆలయ ఆవరణలో పాలకవర్గ కమిటీ సభ్యులు ఆదివారం రోజున కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది.అధ్యక్షులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఈనెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని స్వామివారి కల్యాణం 17 శనివారం రోజున తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని ఇట్టి బ్రహ్మోత్సవ కార్యక్రమములు ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు, బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కోశాధికారి పెండ్యాల కొండాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఎడ్ల నారాయణరెడ్డి, ఆలయ పాలకవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రెండవ ఎడిషన్ మరథాన్ పోస్టర్ ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రన్నర్స్ , సైక్లిస్టుల సంఘం ,జిల్లా పరిపాలన సహకారంతో సెప్టెంబర్ 22న ఆదివారం రోజున అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రెండవ ఎడిషన్ మారథాన్ పోస్టర్ ను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కె ఆర్ సి ఎ ప్రెసిడెంట్ పసుల మహేష్ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన ఒకటవ ఎడిషన్ గ్రాండ్ సక్సెస్ అయిందని, మారధాన్ 2 వ ఎడిషన్ ను మరింత సక్సెస్ చేయడానికి తగిన ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రన్ లో నాలుగు కేటగిరిలో 3 కె, 5 కె, 10 కె ఉంటాయన్నారు. ప్రోగ్రాంలో పాల్గొ నే వారు https:// knr 24.iq 301. Com// ని ఉపయోగించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ మారధాన్ లో పాల్గొనేవారు టి షర్ట్ ,పతకం, డిజిటల్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, రన్ లో పాల్గొనే వారికివెళ్లేదారిలో వారికి అల్పాహారం, హైడ్రేషన్ పానీయాలు అందించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలు, మరింత సమాచారం కోసం చరవాణి నంబర్లు7759265758., 1436580 08.,9676499949. సంప్రదించవచ్చన్నారు. ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు శివ, అఖిల్ , స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బైక్ ఢీ వ్యక్తి తలపై తీవ్ర గాయాలు

**సూర్య శంకరపట్నం**



ఎదురెదురుగా వస్తున్న ఆటోను బైక్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని చింతలపల్లి గ్రామ మూలమలుపు వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలు. మానకొండూరు మండలం కొండపల్కల్ల గ్రామానికి చెందిన కొత్తి రెడ్డి గణపతి రెడ్డి, (35) బైక్పై శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి బైక్పై బయల్దేరారు. మూలమలుపు వద్దకు రాగానే వీరు ప్రయాణిస్తున్న బైక్ను గ్రామం వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొంది.ఈ ప్రమాదంలో బైక్పై ఉన్న గణపత్ రెడ్డి తలకు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడ స్థానికులు 108 సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా తక్షణమే స్పందించిన 108 సిబ్బంది ఈ ఎన్ టి సతీష్ రెడ్డి, పైలెట్ గోపికృష్ణ, ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ జిల్లా ప్రభుత్వ తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత

### - కేసు నమోదు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సిద్దంకి భాస్కర్ తన ఆటో ట్రాలీ నెంబర్ బి.నెం టిఎస్ 02 యుడి 4400 లో యజమాని రేషన్ బియ్యంను తన డ్రైవర్ మండల కేంద్రానికి చెందిన గంటయ్యలు తరలిస్తుండగా అటు గస్తీ కి వెళ్ళిన పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి ఆదివారం తెలిపారు.

## కరపత్రం ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

మానవ వికాస వేదిక 20 వసంతాల వేడుక కరపత్రాలను ఆదివారం హుజురాబాద్ పట్టణంలో మానవ వికాస వేదిక రాష్ట్ర నాయకులు రొ%శీ%టాల బుచ్చయ్య ఆవిష్కరించారు. హైదరాబాద్ లో త్వరలో జరగబోయే మహాసభలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌడమల్ల నాగరాజు, సంధ్యల వెంకన్న, కలువల మల్లయ్య, వేల్పుల మల్లేష్, కే. రాజేందర్, సిహెచ్ రాజు, ఏనూరు అశోక్, పులి సుధాకర్, కలకోటి వెంకటేష్, బొడ్డు స్వామి, రఫీ, కోడూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో న్యాయవాది, జర్నలిస్టు శ్యాం సుందర్ మృతి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణం విద్యానగర్ కు చెందిన న్యాయవాది, జర్నలిస్టు బాణాల శ్యాంసుందర్ (60) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు శ్యాంసుందర్ ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, సూర్య దినపత్రికలకు విలేకరిగా పనిచేసి ప్రస్తుతం న్యాయపోరాటం పత్రికకు ఎడిటర్ గా పనిచేస్తున్నారు. గత 30 సంవత్సరాలకు పైగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు. దాడుల వ్యతిరేక కమిటీ సభ్యుడిగా జిల్లాలో పనిచేశారు. లా చేసిన అనంతరం న్యాయవాదిగా హుజురాబాద్ కోర్టులో ప్రాక్టీస్ చేశారు. అందరితో కలివిడిగా ఉంటూ ఎలాంటి బేషజాలు లేకుండా అందరితో ఉండేవాడు. ఆదివారం తెల్లవారుజామున స్వల్ప అస్వస్థతకు గురికాగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హన్మకొండకు చికిత్స నిమిత్తం తీసుకొని వెళ్లగా అక్కడ మృతి చెందారు. మృతునికి భార్య, ఒక కుమారుడు కలడు. కుమారుడు అఖిల్ సైతం న్యాయవాద వృత్తిలో మంచి పేరు తెచ్చుకున్నారు.



**శ్యాంసుందర్ కు నివాళి అర్పించిన ప్రముఖులు**

గుండెపోటుతో మృతి చెందిన న్యాయవాది, జర్నలిస్టు బాణాల శ్యాంసుందర్ కు హుజురాబాద్ బార్ అసోసియేషన్ పాలకవర్గం న్యాయవాదులు ముక్కెర రాజు, కంకణాల భగవాన్ రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, గోస్కుల శ్రీనివాస్, సాయన్న, విజయ రెడ్డి, మాధవి, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు పలువురు న్యాయవాదులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**ఘనంగా జర్నలిస్టుల నివాళి....**

మృతి చెందిన జర్నలిస్టు బాణాల శ్యాంసుందర్ కు జర్నలిస్టు సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐజేయు టియుడబ్ల్యుజే సంఘం తరపున పదివేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయం కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కోరెం సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి, మామిడి రవీందర్ గౌడ్, సుధాకర్, జిల్లా నాయకులు మహేంద్ర చారి, సదానందం, కాల్వ కృష్ణ, కాయిత రాములు, పరాంకుశం కిరణ్ కుమార్, హర్షవర్ధన్, సంపత్, వేణు మాధవ్, నర్సింహ రెడ్డి, సాయి, మండల యాదగిరి, తిరుపతి రెడ్డి, రమేష్, దామోదర్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నివాళులు అర్పించారు.

**వాకర్స్ సంతాపం....**

న్యాయవాది బాణాల శ్యామ్ సుందర్ మృతి పట్ల హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, పుల్లూరి ప్రభాకర్ రావు, ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పూర్తి స్థాయి హామీలను అమలు చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టెకోల లక్ష్మణ్ డిమాండ్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు న్యాయవాది కట్టేకోల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు గౌరవం లేకుండా ముఖ్యమంత్రి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని ఇదేం పద్ధతి తెలియడం లేదని వాపోయారు. మహిళ లోకాన్ని చులకన చేసి మాట్లాడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కక్ష పూరితమైన రాజకీయాలు కొనసాగుతున్నాయని ఇటువంటి పద్ధతి మంచిది కాదు అని పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చినటువంటి పూర్తి స్థాయి హామీలను అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**సూర్య, హుజురాబాద్**



60 ఏళ్ల పైబడి స్నేహం కొనసాగిస్తున్న వృద్ధులు ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు ఒకరికొకరు తినిపించుకున్నారు. వృద్ధుల మైనప్పటికీ స్నేహాన్ని మర్చిపోలేదని, స్నేహమే ఇప్పటికీ తమలో ఉత్సాహాన్ని నింపుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు కుసుమ సారంగపాణి, ఎండి. మునీరుద్దీన్, రాముడి జన్నయ్య, కొలిపాక సారయ్య, సాదుల రవీందర్ బాబు, ముక్క మొగిలి, సోమ విద్యానంద్, రంగు పండరి, బెల్లీ వెంకటస్వామి, రంగు పండరి లు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య కొత్తపల్లి**

కొత్తపెల్లి మండల కేంద్రంలో 1999 - 2000 సంవత్సరం కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలుసుకొని పాతతరం జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ యొక్క విద్యార్థి జీవితంలో పాఠాలను బోధించిన ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్ పరీక్ష శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**

భగత్ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని భగత్ నగర్ చౌరస్తా, జ్యోతి నగర్ లోని %ఖణ= ౖాూ=ఖ% దగ్గర ఉచిత షుగర్ పరీక్ష శిబిరంలు ఏర్పాటు చేసి రెండు రోజులలో దాదాపుగా 200 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు చేసి , అందరికీ డయాబెటిక్ గురించి అవగాహన చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో భగత్ నగర్ అధ్యక్షులు సిరిపురం ప్రసాద్ కార్యదర్శి బాలరత్నం కోశాధికారి రామచంద్రం డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ ప్రసాదరావు, డయాబెటిక్ కోఆర్డినేటర్ రవీందర్ క్యాబి నెట్ మెంబర్ రాజిరెడ్డి క్లబ్ పూర్వ అధ్యక్షులు పెరుమారావ్, సభ్యులు శ్రీనివాస్ ,రమణ,జయానంద్ ,వీరస్వామి, ,రవికిరణ్, రవీందర్ ,సత్తయ్య లు పాల్గొన్నారు .

## స్వచ్ఛదనం... పచ్చదనానికి శ్రీకారం

**- ఈ నెల 5 నుంచి 9 వ తేదీ దాకా జిల్లాలో కార్యక్రమాలు**

**-ఇప్పటికే కార్యాచరణ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనానికి శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 5 వ తేదీ నుంచి 09వ తేదీ దాకా ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. రోజు వారిగా చేయాల్సిన పనుల ప్రణాళికను విడుదల చేసింది. వార్డు, గ్రామ పంచాయతీ టీమ్ సభ్యులు రోజూ ఆయా కార్యక్రములు పర్యవేక్షిస్తూ.. కలెక్టర్‌కు నివేదించాలి.

**స్థలాలను గుర్తించి, మొక్కలను నాటాలి..**

ప్రతి గ్రామపంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలో స్థలాలను గుర్తించి, మొక్కలను నాటి వన మహోత్సవం కార్యక్రమము నిర్వహించాలని తెలిపింది. అవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించిన స్థలాలు గుర్తించాలని, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ సంస్థలు నందు కిచెన్ గార్డెన్, ఇతర పండ్ల చెట్లు పెంచాలని, ప్రతి ఇంటికి కనీసం 6 మొక్కలను పంపిణీ చేయాలని ప్రభుత్వం సూచించింది. గ్రామపంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలో ఆస్తులు గుర్తించి, వాటిని జియో టాగింగ్ చేయాలని ఆదేశించింది. జిల్లాలోని అన్ని వార్డు, గ్రామ పంచాయతీ టీమ్ సభ్యులు రోజూ ఆయా కార్యక్రములు పర్యవేక్షిస్తూ, వాటిపై కలెక్టర్ కు నివేదిక అందించాలి.

**స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి**

**-సందీప్ కుమార్ ఝా, జిల్లా కలెక్టర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలి. షెడ్యూల్ ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలి. గ్రామాలు, పట్టణాలు స్వచ్ఛంగా.. పచ్చగా ఉండేలా కృషి చేయాలి.

## ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**

కొత్త ఢిల్లి లో అక్బర్ రోడ్ లోని ఏఐసీసీ కార్యాలయం లో ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ గరినీ మర్యాద పూర్వకంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు కలవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ%శీ% ముస్లిం మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్లో 3003 కోట్లు కేటాయించిదని చెప్పడం జరిగింది. తెలంగాణ సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు ఇమ్రాన్ ప్రతాప్. కరీంనగర్ జిల్లా, తెలంగాణ మైనారిటీలా అభివృద్ధి గురించి చెప్పడం జరిగింది. అందుకు ఇమ్రాన్ సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్, పేద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ %ాఖ% అక్బర్ అలీ ,జగిత్యాల జిల్లా చైర్మన్ సిరాజ్ మన్సూర్, సైఫుల్లా ఖలీద్,శిరాజ్ అజీజ్ మహేమోద్ ఖాన్, సలీం,జఫర్ షరీఫ్, ఫయాజ్, హుస్సేన్ 15 జిల్లాల జిల్లా చైర్మన్ లు కలవడం జరిగింది.

## దీక్ష విరమించిన నేతన్నలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేతన్నలు చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం విరమించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నేతన్నల సమస్యలపై ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్,సెస్ చైర్మెన్ చిక్కాల రామారావుతో కలిసి చర్చించిన అనంతరం అదనపు కలెక్టర్ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నేతన్నలకు నిమ్మరసం అందజేసి దీక్ష విరమింపజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,పరిశ్రమల తరపున ఇచ్చిన హామీలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అన్నారు.

## ఆటో డ్రైవర్ లకు అవగాహన సదస్సు

**సూర్య ముస్తాబాద్**



ముస్తా బాద్ మండల కేంద్రము లో ఆటో డ్రైవర్ లకు మండల ఎస్సై గణేష్ ఆధ్వర్యములో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ డెబ్బై శాతం మంది ప్రయాణికులు ప్రయాణము చేసేది ఆటో ద్వారానే అలాంటి ఆటో డ్రైవర్ లు చాలా జాగ్రత్తగా ప్రయాణం కొనసాగించాలని,పరిమితికి మించిన ప్రయాణికులను ఆటోలో ఎక్కించకూడదని,మితమైన వేగముతో ఆటోను నడపకూడదని,ఆల్కాహాల్ సేవించి ఆటోలను నడపారాధని ఈసందర్భంగా వారిని హెచ్చరించారు.ఇకపై ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రయాణము కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థులకు అపూర్వ ప్రోత్సాహకాలు

**సూర్యకోనరావుపేట**



ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా మూలవాగుమిత్ర మండలి మిత్రులు తాము చదువుకున్న కోనరావుపేట మండలంలోని మరిమడ్ల ప్రభుత్వ పాఠశాలలో పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ 5వేలు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. 2023-24 విద్యా సంవత్సరంలో స్కూల్ లెవెల్ ఫస్ట్,సెకండ్ వచ్చిన స్టూడెంట్స్ తో పాటు వారి తల్లిదండ్రులు సన్మానించి, బహుమతులను అందజేశారు. మరిమడ్ల స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రజల కనబరిచి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, మిత్రమండలి సభ్యులు మోతే దేవరెడ్డి, వికృతి హనుమండ్లు, గుండెల్లి రవీందర్, నాయిని భాస్కర్, లక్ష్మీపతి, కనకయ్య,గ్రామస్తులు జింక శ్రీనివాస్,అశోక్,సుధాకర్, పుల్కం మల్లేశం, కుమ్మరి దిలీప్,రాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ ఔదార్యం

**- సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మత్తులు**

**- అభినందించిన గ్రామస్తులు**

**సూర్య కోనరావుపేట**

వేములవాడ కు కూతవేటు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోని కోనరావుపేట మండలం లోని చిన్న గ్రామం మంగలపల్లి. ఈ గ్రామానికి ఇప్పటివరకు తారు రోడ్డు లేకపోవడం దురదృష్టకరం. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న అభివృద్ధికి దూరంగా గ్రామానికి మట్టిరోడ్డే దిక్కైంది. నిత్యం ఎంతోమంది ఈ గ్రామం గుండా హనుమాజీపేట, వేములవాడ తదితర గ్రామాలకు ప్రయాణిస్తుంటారు. ఎన్నోసార్లు నాయకులకు అధికారులకు మా ఊరికి తారు రోడ్డు వేయండి అని గ్రామస్తులు వేడుకున్న సందర్భాలు కోకొల్లలు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డంతా గుంతల మయమై ప్రయాణికులకు నడకయాతనగా మారింది. దీంతో గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఆవురం శరత్ తన సొంత ఖర్చుతో రూ.80 వేలతో రోడ్డు పై టిప్పర్లతో మట్టిని పోసి చదును చేయించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. మండలంలో ఎంతోమంది బడా బడా నాయకులు ఉన్న స్పందించలేదని, రోడ్డుకు బాగు చేయించిన శరత్ ను గ్రామస్తులు అభినందించారు.



